భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

17, అక్టోబర్ 2025, శుక్రవారం | భారత్ సమాచార్

# బీసీ రిజర్వేషన్లకు మాస్ లైన్ పూర్తి మద్దతు



**భారత్ సమాచార్.నెట్, నిజామాబాద్:** బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ గట్టి గళం వినిపించింది. బీసీ వర్గాల 42% రాజకీయ రిజర్వేషన్ల కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టేను వ్యతిరేకిస్తూ, బీసీ జేఏసీ అక్టోబర్ 18న పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌ను మాస్ లైన్ పార్టీ బలంగా బలపరిచింది.

గురువారం బోధన్‌లో డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మీడియాతో మాట్లాడుతూ.. జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బీసీలకు రాజ్యాంగ ప్రాతిపదికపై న్యాయం జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బీసీ ఉద్యమానికి మాస్ లైన్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ప్రకటించారు.

## మరిన్ని కథనాలు

> ఉట్పల్లి పాఠశాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ వికాస్ మహతో

© 2025 Bharath Samachar